క్లుప్తంగా

మహిళా రైతుకు సాయం



బాధిత రైతుకు నగదు అందజేస్తున్న సర్పంచ్ స్వాతి

కేశంపేట: మండలంలోని కొండారెడ్డిపల్లికి చెందిన రైతు కళమ్మకు గురువారం సర్పంచ్ పల్లె స్వాతి రూ. 55వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల పిడుగు పడి కళమ్మకు చెందిన రెండు పాడి ఆవులు మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న సర్పంచ్ స్వాతి తన వంతుగా సాయం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు బాలీశ్వర్, వెంకటేష్, మల్లేష్ గౌడ్, జంగయ్య, కై సర్, అంజయ్య, శంకర్, అంజయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, మహేష్, శివ పాల్గొన్నారు.

దామర్లపల్లి అభివృద్ధికి నిరంతరం కృషి

షాబాద్: గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని దామర్లపల్లి సర్పంచ్ బీ లింగం అన్నారు. గురువారం గ్రామంలో రూ. 5లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఐదేండ్ల కాలంలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

గుర్రంపల్లిలో నాభిశిల ప్రతిష్ఠ



పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం గుర్రంపల్లి లో గురువారం నాభిశిల, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీజేపీ నేత పాలమూరి విష్ణువర్ధన్‌రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు.

బీఎస్పీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం



లక్ష్మీదేవిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఎస్పీ నాయకులు

కొందుర్గు: బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని ఆ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు పీ నర్సింలు అన్నారు. గురువారం కొందుర్గు మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు ఏకమై బీఎస్పీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ కొందుర్గు మండల ఉపాధ్యక్షుడు రాజేష్ చౌహాన్, నాయకులు ప్రశాంత్, శ్రీను, శ్రీనివాస్ రాథోడ్, యాదయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు టీకాలు తప్పనిసరి



గొర్రెలకు టీకాలు వేస్తున్న పశువైద్య సిబ్బంది

షాబాద్: గొర్రెలు, మేకలల్లో చిటుకు వ్యాధి నివారణ తప్పనిసరిగా టీకాలు వేయించాలని డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని రేగడిదోస్వాడ గ్రామంలో జీవాలకు చిటుక వ్యాధి నివారణ టీకాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొర్రెలు, మేకల ఆరోగ్యం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చిటుకు వ్యాధి నివారణ రెండు సార్లు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

కళాకారులకు ఆర్థిక సాయం

తలకొండపల్లి: అంతరించి పోతున్న కళలకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలో చెన్నకేశవస్వామి వీధి నాటకం నిర్వహణ కోసం కళాకారులకు గురువారం రాఘవేందర్‌రెడ్డి రూ.20 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు విజయ్‌కుమార్ రెడ్డి, కళాకారులు పాల్గొన్నారు. అదేవిధంగా కళాకారులకు జూలపల్లి గ్రామానికి చెందిన విజయ్‌కుమార్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు. స్థానిక నాయకులు శ్రీధర్, అశోక్, మణికంఠ, వెంకటేశ్, బాలకృష్ణ, సంజీవ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ఏడాది దాటినా అసంపూర్తే



అసంపూర్తిగా ఎన్కెపల్లి రోడ్డు విస్తరణ పనులు

- బాకారం రోడ్డు ఎన్కెపల్లి వరకే పూర్తి
- ఆపై చేతులెత్తేసిన కాంట్రాక్టర్
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

మొయినాబాద్ రూరల్: అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలసత్వం కారణంగా బాకారం రోడ్డు అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. ఏడాది క్రితం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఈ పనులను ప్రారంభించారు. కానీ సకాలంలో పనులు పూర్తి కాకపోవడంపై పలు గ్రామాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మొయినాబాద్ మండలం ఎన్కెపల్లి - బాకారం రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం 2022 మార్చిలో రూ. 2.20 కోట్లు విడుదల చేసింది. మార్చి 13న మంత్రి పనులను ప్రారంభించారు. అంతర్రాష్ట్ర రహదారి నుంచి ఎన్కెపల్లి మీదుగా బాకారం వరకు రోడ్డు పనులు చేపట్టాల్సి ఉంది. పనులు అసంపూర్తిగా ఉండడంతో వాహనదారులు, ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డును పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలి



మండలంలోని ఎన్కెపల్లి చౌరస్తా నుంచి బాకారం వరకు రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలి. కాంట్రాక్టర్, అధికారులు సమన్వయ లోపం కారణంగా పనులు ఆగిపోయాయి. వెంటనే పనులు పూర్తి చేసి ప్రజల రవాణా కష్టాలు తీర్చాలి.

– రాఘవరెడ్డి, సర్పంచ్ బాకారం

ప్రమాదాలు అధికం



ఎన్కెపల్లి - బాకారం రోడ్డును 30 ఏళ్ల క్రితం నిర్మించారు. ప్రస్తుతం ఇది అధ్వానంగా మారింది. దీంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. 2022లో ప్రభుత్వం రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు చేసింది. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి వెంటనే రోడ్డు పనులు పూర్తి చేయాలి.

– సుధాకర్ యాదవ్, మాజీ సర్పంచ్ బాకారం

బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి

ఎంపీపీ రవీందర్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రవీందర్ యాదవ్

కేశంపేట: ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశం ప్రతిపక్ష పార్టీల నాయకులకు లేదని ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపైన ప్రతిపక్ష పార్టీలు అర్థ రహితంగా మాట్లాడుతున్నాయని అన్నారు. తెలంగాణ రాక ముందు గ్రామాల్లో అభివృద్ధి జరగలేదని, బీఆర్‌ఎస్ హయాంలోనే అభివృద్ధి పరుగులు పెడుతోందన్నారు. కార్యక్రమంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ జిల్లా చైర్‌పర్సన్ టీ విశాల శ్రావణ్‌రెడ్డి, తహసీల్దార్ అజీం అలీ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రవిచంద్ర కుమార్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు టీ వెంకట్‌రెడ్డి, నవీన్ కుమార్, రాములు నాయక్, జగన్‌నాయక్, కృష్ణయ్య, మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.

కనుల పండువగా బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన



బొడ్రాయి వేడుకలో భక్తులు

షాబాద్: ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన, దైవభక్తి అవసరమని సర్పంచ్ జయమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగర్‌కుంటలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన వేడుక కన్నులపండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు.

శ్రీనివాస్‌గౌడ్‌ను విమర్శిస్తే సహించం

- గౌడ సంఘం నేతలు
- కాంగ్రెస్ నేత శంకర్ దిష్టిబొమ్మ దహనం



వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న గౌడ సంఘం నేతలు

షాద్‌నగర్ రూరల్: మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై కాంగ్రెస్ నేత వీర్లపల్లి శంకర్ లేని పోని ఆరోపణలు చేయడం సరికాదని, ఇకపై ఇలాంటి వాటిని సహించేది లేదని గౌడ సంఘం నేతలు హెచ్చరించారు. గురువారం పట్టణ ప్రధాన కూడలిలో వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు చేసుకుంటే మాకు ఎలాంటి ఇబ్బంది లేదని, గౌడ వృత్తిని, కులాన్ని దూషిస్తే ఊరుకునేది లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో వీర్లపల్లికి ఓటుతో తగిన బుద్ధి చెపుతారని అన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు వెంటనే క్షమాపణ చెప్పాలని, లేకుంటే గౌడల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నేతలు శివరాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, ఆశన్న గౌడ్, రజనీకాంత్ గౌడ్, వన్నాడ ప్రకాష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నర్సింలు గౌడ్, హరికృష్ణ గౌడ్, రవీందర్ గౌడ్, రంగయ్య గౌడ్, యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయండి

తహసీల్దార్ గోపాల్

షాద్‌నగర్: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించనున్నట్లు ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ గోపాల్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం 6.30గంటలకు, ఏసీపీ కార్యాలయం వద్ద 6.40గంటలకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద 7.45గంటలకు, తహసీల్దార్ కార్యాలయం వద్ద 8.50 గంటలకు, ఆర్‌డీఓ కార్యాలయం వద్ద ఉదయం 9గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న సయ్యద్ హఫీజ్

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలానికి మంజూరైన సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్ అందజేశారు. లబ్ధిదారులు బీ లక్ష్మీకి రూ. 49 వేలు, భరత్‌కుమార్ గౌడ్‌కు రూ. 20 వేలు, షాయిన్ బేగంకు రూ. 40 వేల విలువ చేసే చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కృషితో ప్రతి పేద వాడికీ లబ్ధి చేకూరుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు జబ్బార్, నారాయణగౌడ్, రాములు, యాదయ్య, వెంకటేష్, అక్రమ్, మాణయ్య, ఇస్మాయిల్, అజ్మీరి, ఆసీఫ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



పెళ్లి కానుకలు అందజేస్తున్న నరేందర్ దంపతులు

షాద్‌నగర్: మండలంలోని కంసాన్‌పల్లికి చెందిన వడ్డె సత్తయ్య కూతురు వివాహానికి గురువారం మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ దంపతులు ఆర్థిక సాయం అందజేశారు. పెళ్లి కానుకగా రూ. 20వేల నగదుతో పాటు, పుస్తె, మెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష



ఉత్సవాలపై చర్చిస్తున్న అధికారులు

శంకర్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎంపీడీఓ వెంకయ్యగౌడ్ సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం నుంచి 22వ తేదీ వరకు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నయిముద్దీన్, కమిషనర్ జ్ఞానేశ్వర్, ఏపీఎం బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ గోడలపై రంగులు చల్లడం దారుణం

కొత్తూరు: మున్సిపల్ పరిధిలోని తిమ్మాపూర్ చౌరస్తా కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గామాత ఆలయ గోడలు, ప్రాకారాలపై గుర్తు తెలియని వ్యక్తులు బూడిద, నలుపురంగు చల్లారు. విషయం తెలుసుకున్న స్థానికులు, ఆలయ ధర్మకర్త కోస్గి శ్రీనివాస్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఆలయం వద్దకు చేరుకొని గోడలపై చల్లిన రంగులను పరిశీలించారు. అనంతరం ఆలయ సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరలో నిందితులను గుర్తిస్తామని పోలీసులు తెలిపారు.

వేడుకగా అయ్యప్ప విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో ఎంపీ రంజిత్‌రెడ్డి నాయకులు

శంకర్‌పల్లి: మండల కేంద్రంలోని ఆలయంలో గురువారం అయ్యప్ప స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. వేద పండితులు నరేంద్ర సరస్వతి, స్వామి జగద్గురు సచ్చిదానంద సరస్వతి స్వామి మార్గదర్శనంలో అయ్యప్ప స్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు గణపతి పూజ, హోమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, చీకోటి ప్రవీణ్ పూజల్లో పాల్గొన్నారు.

పుస్తెమెట్టెలు అందజేత

కేశంపేట: మండలంలోని పాపిరెడ్డిగూడలో గురువారం సర్పంచ్ దంపతులు నిరుపేద యువతి పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేశారు. గ్రామానికి చెందిన అబ్బి కళమ్మ కూతురు పెళ్లి నిమిత్తం సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్‌రెడ్డి, రోజ పుస్తె మెట్టెలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.



పుస్తె మెట్టెలు అందజేస్తున్న రోజ

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య



కంటి వెలుగు శిబిరంలో చైర్‌పర్సన్ లావణ్య తదితరులు

కొత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని కొత్తూరు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. అనంతరం లావణ్య మాట్లాడుతూ.. అంధత్వ నివారణలో భాగంగా కంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్సలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరాల్లో పరీక్షలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందిస్తున్నట్లు వివరించారు. సమస్యలు తీవ్రంగా ఉన్న వారిని గుర్తించి పలు ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వీరేందర్, సీఐ బాలరాజు, వైస్ చైర్మన్ రవీందర్, నాయకులు దేవేందర్ యాదవ్, యాదయ్య, వెంకటేష్, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, లక్ష్మయ్య, కౌన్సిలర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

నారాయణకు ఘన సన్మానం



నారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

చేవెళ్ల: తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మండలంలోని నాంచేరి గ్రామానికి చెందిన పీ నారాయణకు బీఆర్‌ఎస్, సీఐటీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. గురువారం నగరంలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో నారాయణకు ప్రమాణస్వీకారం చేశారు. చేవెళ్ల ప్రాంతానికి చెందిన నారాయణకు పదవి రావడం సంతోషంగా ఉందని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బి.రవీందర్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, సర్పంచులు నరహరి రెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, ఎస్‌ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అరుణ్‌కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే ప్రత్యేక రాష్ట్రం

వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇబ్రహీం



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

షాద్‌నగర్ రూరల్: అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని వైఎస్సార్ టీపీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎండి. ఇబ్రహీం అన్నారు. హైదరాబాద్‌లోని గన్‌పార్కు వద్ద గురువారం వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీం ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్ర సాధనకు సబ్బండ వర్గాలు ఉవ్వెత్తున ఉద్యమించారన్నారు. అంతకుముందు కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై తయారు చేసిన వాల్‌పోస్టర్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు నర్సింహ, మహేందర్, సుదర్శన్, రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో మేధస్సు మెరుగు



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న ఆర్గనైజేషన్ ప్రతినిధులు, సర్పంచ్ స్వరూప

షాబాద్: గ్రంథాలయాలతో మేధస్సు మెరుగు పడుతుందని ఎంపీడీఓ అనురాధ, సర్పంచ్ స్వరూప అన్నారు. గురువారం మండలంలోని సర్దార్‌నగర్ గ్రామంలో సెర్చ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేదస్సును పెంపొందించి, మనిషి మనుగడను మార్చేవే పుస్తకాలు అన్నారు. గ్రంథాలయాల్లో చదువుకుని మేధాశక్తిని పెంచుకునేందుకు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు. ఎక్కడా దొరకని పుస్తకాలు గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నర్సింహులు, ఎంపీఓ హన్మంత్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు శంకర్, పార్థసారథి, అవినాశ్, సురేష్, సుధాకర్, నవీన్, ఉపసర్పంచ్ ఇందిర, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు రామ్మోహన్, చంద్రశేఖర్, రఘు, హరీష్, కుమార్, కృష్ణాజీ, అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే మెరుగైన సమాజం

జెడ్పీ వైస్‌చైర్మన్ గణేష్



మాట్లాడుతున్న జెడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్

నందిగామ: ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అప్పుడే మెరుగైన సమాజం అందుబాటులోకి వస్తుందని జెడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేష్ అన్నారు. నందిగామ జెడ్పీహెచ్‌ఎస్ ఆవరణలో హెచ్‌ఎం దినేష్ అధ్యక్షతన గురువారం బడిబాట కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గణేష్ మాట్లాడుతూ.. బడి మానేసిన పిల్లలను తప్పకుండా పాఠశాలలో చేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, సర్కారు స్కూళ్లల్లో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని వివరించారు. చదువుకునే వయస్సులో ఏ ఒక్క బాలుడు పనికి వెళ్లకుండా పాఠశాలలో చేర్పించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుమార స్వామి గౌడ్, చంద్రపాల్‌రెడ్డి, ఎస్‌ఎంసీ రాములు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు షాబాద్ ఎంపీడీఓ కార్యాలయం ముస్తాబైంది. కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. -షాబాద్

క్రీడారంగానికి నిధులు కేటాయించాలి

కడ్తాల్: క్రీడారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక మొత్తంలో నిధులు కేటాయించాలని పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో నెలరోజులుగా కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి పల్లెలో క్రీడలకు ప్రత్యేక ఆటస్థలాలు కేటాయించాలన్నారు. అనంతరం వాలీబాల్ పోటీల్లో విజేతగా నిలిచిన అభిషేక్ జట్టుకు సర్పంచ్ తులసీరాం రూ.15 వేలు, రన్నరప్‌గా నిలిచిన ఉమేశ్ టీంకు పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ రూ.11 వేలు అందించారు. విజేత జట్లకు కప్‌లు, షీల్డ్‌లు అందజేశారు.